Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............

భయపడుటవలన మనుష్యులకు ఉరి వచ్చును. యెహోవా యందు నమ్మికయుంచువాడు సురక్షితముగానుండును సామె. 29:25

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం


**Editor & Publisher:**
Bro. Isaac E. Kusuma
Satyamunakai Poratam
**Phone:**98493 85038
**web:**www.aotle-india.org


Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2011-2014**
Valid upto 12/2014
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 100/-**
To :


| Head Office: | Admin Office: | Branch Office: | Founded: |
|---|---|---|---|
| **AOTLE-India** | **AOTLE-India** | **AOTLE-India** | **AOTLE-India** |
| P.B.No. 28 | P.B.No. 49 | Lolla-533 237 | P.B.No. 1 |
| Jeedimetla-500 855 | Bhimavaram-534 201 | Atreyapuram Mdl | Malikipuram-533 253 |
| Hyderabad | W.G.Dt, A.P. | E.G.Dt, A.P. | E.G.Dt, A.P. |


**VOLUME : 13 KISLEV-TEBETH 5773 (DECEMBER 2012) PAGES:4 ISSUE 172**

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# మెస్సీయ జన్మదినము నెరుగని క్రైస్తవులు

డిశెంబర్ నెల రాగానే ప్రపంచంలోని అబద్ధబోధకులంతా ఎంతో సంబరపడిపోతూ మెస్సీయ జన్మించాడని అబద్ధాలు ప్రచారం చేస్తూ గ్రీటింగ్ కార్డులు (ఛీటింగ్ కార్డులు) పంపిస్తూ ఉంటారు. వాక్యమెరుగని నామకార్థ క్రైస్తవులు కూడా ఎంతో కొంత సొమ్ము ఖర్చు చేస్తూ గ్రీటింగ్స్ పంపిస్తూ అపవాదికి ఎంతో ఆనందాన్ని పంచుతున్నారు. క్రైస్తవులమని చెప్పుకుంటూ బైబిల్లో మెస్సీయ జన్మదినము–మరణదినము ఎరుగకుండుట ఎంత విచారమో పాఠకులైన మీరే గ్రహించాలి. ప్రతీ కాలంలోనూ అబద్ధ బోధకులు కోకొల్లలుగా ఉంటే నిజాన్ని బోధించేవారు అక్కడక్కడ ఒక్కొక్కరు ఉంటున్నారు. ఏలియా కాలంలో మొత్తం 850మంది అబద్ధ ప్రవక్తలు ఉంటే ఏలియా ఒక్కడే నిజప్రవక్త. ఏలియా ముందు ఈ 850మంది దొంగబోధకులు ఎందుకూ పనికిరాని వారైపోయారు. అలాగే మీకాయ కాలంలో 400మంది అబద్ధబోధకులుంటే మీకాయ ఒక్కడే నిజప్రవక్త. యిలా చూసుకుంటూ పోతే దొంగ బోధకులు అధిక సంఖ్యలో ఉంటే నిజబోధకులు శేషంగా ఉంటున్నారు. ఈ సత్యము బైబిలును పూర్తిగా ఎరిగిన వారికి మాత్రమే తెలుసుగాని నామకార్థ క్రైస్తవులకు, మెస్సీయ పేరును వ్యాపారం చేసుకుంటూ డబ్బు సంపాదించుకునే దొంగ బోధకులకు తెలియదు.

వాక్యానికి ఏదీ కలుపకూడదనీ, ఏదీ తీసివేయకూడదని ఒకప్రక్క మనకి ఈ వాక్యాలు చూపిస్తారు ఈ దొంగ బోధకులు (ప్రకటన 22:18,19, సామెతలు 30:5,6, ద్వితీయోప 12:32) కలిపేది వీళ్ళే, తీసేసేది వీళ్ళే, గట్టిగా అడిగామనుకోండి నోరు ఎత్తరు. నిరూపించమన్నామనుకోండి నీరుగారిపోతారు. ఇక ఏడవలేక ఏదేదో చెడు చాటున చెపుతూ ఉంటారు. ఇలా అబద్ధాలను ప్రచారం చెయ్యడానికి విశ్వాసులు కూడా వాళ్ళ దొంగబోధకులకు సహకరిస్తూ ఉంటారు. ఏదో ఆచారమనీ, పెద్దలనాట నుండి వస్తున్నదనీ, చేస్తే తప్పేమిటనీ డిశెంబర్ 25న క్రీస్తు పుట్టలేదని మాకు తెలుసు గాని గవర్నమెంటు సెలవు ఇచ్చింది గదా అందుకని, ఇలా రకరకాల లొసుగులు, పూత ప్రసంగాలు, వాక్యానికి పొసగని దొంగమాటలు చెపుతారే గాని ఆ హీనస్థితి నుండి బయటకు రారు. ప్రజలనాడి కనిపెట్టి పైసలు పోగుచేసుకునే రచయితలు, కేసెట్ల, సీడీల వ్యాపారస్తులు "ఏమి తెచ్చావు క్రిస్మస్ తాత?" అంటూ పాటల ద్వారా మోసం చేస్తూ అబద్ధాలకు ఆజ్యం పోస్తూ భలే మోసగిస్తున్నారు. దున్నపోతు ఈనింది దూడని కట్టెయ్యండిరా అంటే గడ్డికోసం ఒకడు పరుగెత్తాడంట, నీళ్ళు కాయడానికి ఒకడు వెళ్ళాడంట. దున్నపోతు ఏమిటి దూడని ఈనడం ఏమిటి? అని ఆలోచించే యింగిత జ్ఞానం లేనివాళ్ళ వలె క్రైస్తవబోధకులు, విశ్వాసులు ఉండడం మరీ శోచనీయం. ఒకవేళ ఎవరైనా నిజం చెపితే విమర్శించేస్తున్నాడు, మతానికి అడ్డు, అని ఏడుస్తారే గాని నిజాన్ని గ్రహించడానికి ఇష్టపడరు. రేడియోల్లోను,టీవీల్లోను, పత్రికల్లోను, ప్రస్తుతకాలంలో ఇంటర్నెట్ ఫేస్‌బుక్ లోను వీళ్ళ అబద్ధాలే నిజాలుగా వల్లించేస్తున్నారు. మెస్సీయను ద్రానుకెక్కించండి అని కేకలు పెట్టిన వారి వలె వీరందరూ ఎంత ఐక్యంగా క్రిస్మస్‌కి కలుస్తారో? అబ్బో? శాస్త్రులు, పరిసయ్యులకన్నా అవినీతిలోను, అబద్ధాలలోను మించిపోయారు. "ఐక్యక్రిస్మస్" అట. సమైక్యంగా వెళ్ళండి అగ్నిగుండాఇకి కూడా. అబద్ధాలను ప్రచారం చేయడానికి మీకు ఐక్యతా? సిగ్గులేని బోధకులారా!

ఈ దొంగబోధకులు చెప్పే ఒక నిజం వినండి. మెస్సీయ $33^{1/2}$ సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, $3^{1/2}$ సం॥లు సేవ చేసాడనీ తరువాత చనిపోయాడని చెపుతారు. ఇది 100% ప్రవచన ప్రకారం సత్యమే. అయితే క్రీస్తు డిశెంబర్ 25న పుడితే ఆయన మరణం 6 నెలలు తర్వాత అయిన జూన్ 25న వీళ్ళ గుడ్డి ఫ్రైడే రావాలి గదా? మీ సర్వీస్‌లో ఎప్పుడైనా గుడ్డి ఫ్రైడే జూన్ 25న వచ్చిందా? నేను చదువుకున్న మూర్ఖుడనా? లేక మీరు చదువుకున్న పశువులా? [Educated Brutes?] పేరు ముందు రెవరెండ్ అని తగిలించుకునే మీరే చెప్పాలి బాబు. గొఱ్ఱెల కాపరులు మంట కాచుకుంటున్నారట, అది చలికాలమట, పశువులశాలలో మరియమ్మ బిడ్డను కన్నదట. మరి ఎక్కడ ఉన్నాయో ఈ దొంగ మాటలు బోధకులే చెప్పాలి. మంట కాచుకుంటున్నారా? మంద కాచుకుంటున్నారా? (లూకా 2:8) చలికాలమా? ఎక్కడుంది ఈ మాట బైబిల్లో? నిజంగా చలికాలమా? లేక మీకు పోయేకాలం వచ్చి యిలాంటి మాయ మాటలు చెపుతున్నారా? పశువులశాలలో మరియమ్మ మెస్సీయను కన్నదా? లూకా 2:6,7 ఇలాగే చెపుతుందా? అంటే మీరేమి చెప్పినా గంగిరెద్దులా తల ఊపుతూ మౌనంగా ఉంటూ మెత్తగా, మస్తుగా మొత్తాలు అందిస్తూ ఉంటే మంచి విశ్వాసులతో సమానం. మీరు చెప్పే దానిని వాక్యంతో పోల్చి చూసుకోకూడదన్నమాట. (అ॥కార్య 17:11) అడగకపోతే ఆల్‌రైట్ అడిగితే నక్సలైట్ అన్నట్లా? మెస్సీయ అడిగిన ప్రతీవానికీ సమాధానం చెప్పాడు. ఆఖరికి చిక్కుపరచాలని అడిగినవారికి కూడా సమాధానం చెప్పి నోరుముయ్యించాడేగాని నిక్‌నేమ్ పెట్టి నక్సలైట్ అని చెప్పి ప్రక్కకి త్రోసెయ్యలేదు. హేతువు అడిగేవానికి సమాధానం చెప్పమని 1పేతురు 3:16 సెలవిస్తుంది. మానవ కల్పితములు మెస్సీయకు విరుద్ధములు. వాక్యానికి అడ్డురాళ్ళు. మానవ కల్పితములు ఆచరించువారు, అనుసరించువారు వాక్యమునకు ప్రాధాన్యత ఇవ్వరని బైబిలు చెప్తుంది. అట్టివారు అంత్యదినమున సర్వాధికారీ, సర్వాధికారీ అంటే అక్రమము చేయువారలారా నాయొద్దనుండి పొండనేస్వరమును విని అగ్నిగుండమునకు వెళ్ళవలసి ఉంటుంది.

మనుష్యుల ఆజ్ఞలు, పద్ధతులు................................................కొలస్సీ 2:20
మనుష్యుల కట్టడలు.............................................................తీతు 1:14
మనుష్యులు కల్పించిన పద్ధతులు.........................................మత్తయి 15:19
మనుష్యుల సంగతులు..........................................................మత్తయి 16:23
మానవ పద్ధతులు.................................................................హోషేయ 5:11
మానవ కట్టడలు...................................................................మీకా 6:16

అనుసరించువారు పరలోకమునకు అర్హులు కారు కావున లేఖనములను పరిశీలించి, పరిశోధించి (అ॥కార్య 17:11 సత్యమును గ్రహించవలసిన బాధ్యత ప్రతీ క్రైస్తవునికి ఉన్నది.

## క్రిస్టమస్ చరిత్ర

డిశెంబర్ 25న మెస్సీయ పుట్టలేదనే సంగతి క్రిస్టమస్‌ను గూర్చి బోధించే వారికిని, ఆచరించే వారికిని తెలుసు. క్రిస్టమస్‌ను గూర్చి బైబిలులో ఎక్కడా లేదు. "మాస్సెక్రిష్ట" అను రెండు లాటిన్ పదములనుండి క్రిస్టమస్ అనే మాట వచ్చింది. క్రిస్టమస్ అనగా సూర్యదేవుని (SUN GOD) గౌరవార్థం జరుపబడు గొప్ప పండుగ అని అర్థం. ఈ తప్పుడు పండుగను క్రీ॥శ 354లో లైబేరియస్ అనువాడు డిశెంబర్ 25న క్రీస్తు జన్మదినం చేయవలసినదిగా క్రైస్తవ సంఘములకు ఆదేశించాడు. ప్రపంచ ఎన్‌సైక్లోపీడియాలన్నీ ఇది క్రైస్తవుల పండుగ కాదని ఘంటాపథంగా ఖండించుచూ ఋజువులు చేయుచున్నవి. ఆది అపోస్తలులు ఎవరూ దీనిని ఆచరించలేదు. మెస్సీయ ఇలా ఆచరించమని బైబిలులో ఎక్కడా ఆజ్ఞాపించలేదు. ఎన్‌సైక్లోపీడియాలన్నీ యిది క్రైస్తవుల/యూదుల పండుగ కాదని ఖండిస్తున్నవి.

నిమ్రోదు తన తల్లియైన సెమిరామిస్‌తో అక్రమసంబంధం వలన అతని మరణానంతరము తమ్మూజు అను బిడ్డను కనినది. ఈ నీచపురాలైన సెమిరామిస్ (ఆకాశపురాణి) నిమ్రోదు మరణానంతరము ఆత్మరూపిగా సంచరించుచున్నాడనియూ, చనిపోయి సూర్యునిలో ఐక్యమైపోయిన నిమ్రోదు తన గర్భం ద్వారా తన ప్రజలను ఏలుటకు వచ్చుచున్నట్లుగానూ, ఎండిపోయిన ఒక మొద్దునుండి సతత హరిత వృక్షము (ఇదే క్రిస్టమస్ చెట్టు) మొలిచినట్లునూ, ఆ పచ్చని చెట్టు క్రిందనున్న బాలునికి ప్రజలందరూ కానుకలు అర్పించుచుండుటయూ, ఆ పచ్చని వృక్షమును ఆరాధన స్థలమందు ఉంచిన యెడల దీవెనలు ఉంచుననియు కలకని ప్రజలకు బోధించినది. డిశెంబర్ 24వ తేదీ రాత్రి తమ్మూజు పుట్టగా డిశెంబర్ 25న అతికి T-Mass అను పేరుతో పండుగ జరుప మొదలిడిరి. అంతకుముందు ఇది యూలీ పండుగ. తరువాత ఇదే పండుగ X-Mass గాను, అటుతరువాత రోమన్ కథోలిక్ మత గురువుల ద్వారా CHRIST (SUN GOD) MASS.గా అవతారమెత్తింది.




**"సిరి"** అపే ఒకామె ఇచ్చిన చరిత్ర సారాంశంలో **"యూరఫ్ వాళ్ళు తమవైన ఆచారాలను, సాంప్రదాయాలను క్రైస్తవ్యంలో కలిపేసారు. విగ్రహారాధికులైన/అన్యులైన సూర్యదేవుని పండుగను యేసు పుట్టుకకు మెలిపెట్టేసి ఆచరిస్తున్నారు."**

**దీపాలు, కొవ్వొత్తులు** : ధీర్ సాంప్రదాయంలో ఇవి సూర్యునికి గుర్తు.

**సాంటాక్లాజ్** : క్రిస్మస్‌తాత 5వ శతాబ్దానికి చెందిన సన్యాసి నికోలాస్ డచ్ దేశస్థుడు. ఇతనికి పిల్లలంటే ఇష్టం. పేద పిల్లలకు బహుమతులు ఇచ్చేవాడు. ఈయనకు సెయింట్ నికోలాస్ అని పేరు. డచ్ భాషలో దీనిని సాంట్ నిక్లాస్ అని ఉచ్ఛరిస్తారు. అదే **"శాంతాక్లాజ్"** గా మారిపోయింది.
(గనుక క్రిస్మస్‌తాత బైబిల్‌కు సంబంధించినవాడు కాడు)



**క్రిస్మస్ ట్రీ** : ఇది జర్మనీలో పుట్టిన ఆచారం 8–9 శతాబ్దాలలో సెయింట్ బొనిఫెస్ అనే క్రైస్తవ సన్యాసి ఫిర్ చెట్టు కొమ్మలతో "క్రిస్టమస్ చెట్టు" మొట్టమొదటిసారిగా తయారు చేసాడు. భూతప్రేతాలు రాకుండా పచ్చని చెట్లతో అలంకరించుకునే ఆచారం యూరఫ్‌లో ఉంది
(ఇది ఒక అన్యాచారం. బైబిల్‌కు సంబంధించినది కాదు)

**కారల్స్ :** యివి ప్రాచీన గ్రీకు నాట్యం కోరాలిస్‌లో నుండి పుట్టినవి. ఫ్రెంచివారు వేణు వాద్యాన్ని తీసేసి పాటను బోధించారు. అవే కీర్తనలు (కారల్స్)గా ప్రచారంలోకి వచ్చాయి.
(ఇవి బైబిల్ సంబంధమైన పాటలు కావు.)

**నక్షత్రం :** కూడా అన్య ఆచారాలలో ఒకటి. ఇది సూర్యదేవుని జన్మదినం (వాటిలస్ ఇన్ విక్టీ) ఇది చరిత్ర చెపుతున్న సాక్ష్యం. (ఇది జ్ఞానులు చూచిన నక్షత్రం కాదు. మత్తయి 2:2లోని నక్షత్రం డిశెంబర్ నెలలో కనిపించలేదు)

**గ్రీటింగ్ కార్డు** : 1843లో జాన్ కాల్‌కట్ హెూర్స్లే అనే ఇంగ్లిష్ చిత్రకారుడు మొదటిసారిగా క్రిస్టమస్ కార్డును తయారు చేసాడు. ఆ సంవత్సరము వెయ్యి కార్డులు మాత్రమే అమ్ముడయ్యాయి
(ఈ గ్రీటింగ్ కార్డు బైబిలుకు సంబంధించినది కాదు)

In 1843 an edition of 1,000 of these Christmas cards was placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason. The sending of greeting cards at Christmas began in the Victorian era. Although wood engravers produced prints with religious themes in the European Middle Ages, the first commercial Christmas and New Year's card is believed to have been designed and printed in London, England in 1843.In

1843 an edition of 1,000 of these Christmas cards was placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason. John Callcott Horsley (born 1817— died 1903),




a British narrative painter and a Royal Academician, designed the very first Christmas and New Year's card at the request of his friend Sir Henry Cole (the first director of the Victoria and Albert Museum). Cole suggested the idea of a specially designed form of greeting to send to friends at Christmas. In 1843 an edition of 1,000 of these Christmas cards were printed and placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason. The cards were published under Sir Henry Cole's nom de guerre, "Felix Summerly"—by his friend Joseph Cundall, of New Bond Street.

# యషువ మెస్సీయ జన్మదినము ఏతనీమ్ 15

డిశెంబర్ 25న మెస్సీయ పుట్టలేదనే సంగతి క్రిస్ట్‌మస్ గూర్చి బోధించేవారికందరికి, ఆచరించేవారికి తెలుసు. బైబిలు వాక్యాధారములు ఏమీలేవు. ఇది కేవలం రోమన్ కథోలిక్కులు గుడ్డిగా ప్రవేశపెట్టినదేగాని చారిత్రాత్మక ఋజువులు గాని వాక్యాధారములు గాని లేవు గనుక డిశెంబర్ 25 అనునది 100% సాతాను బోధకుల ఆచార సాంప్రదాయం మాత్రమే.

అయితే బైబిల్లో ఆయన జననమునకు ఆధారములు ఉన్నవి. దయతో క్రింది భాగములోని పటమును జాగ్రత్తగా పరిశీలించమని మనవిచేయుచున్నాము. బాప్తీస్మమిచ్చు యోహాను, యషువ మెస్సీయ యొక్క జననములు ఎలా ముడిపడియున్నావో, అది ఎలా వేద సమ్మతమో గ్రహించగోరుచున్నాము.

జెకర్యా "అబీయా" తరగతికి చెంది యాజకక్రమము జరిగించుచుండగా యావెదూత వచ్చి అతనితో మాట్లాడినట్లుగా మనం లూకా 1:5-23 నందు చదవగలము రాజైన దావీదు యాజకులను 24తరగతులుగా విభజించినట్లు 1దినవృత్తాంతములు 24:7-18 ఋజువుపర్చుచున్నది. అందులో అబీయా తరగతి ఎనిమిదవ పక్షమునకు వచ్చుచున్నది. అంటే ఈ జెకర్యా యూదుల నాల్గవ నెలయైన తమ్మూజు 16వ తేదీ నుండి 29వ వరకు అతను తన యాజకత్వం జరిగించవలసియున్నాడు. జరిగించుచున్న సందర్భములలోనే యావెదూత యోహాను యొక్క జననమును గూర్చి తెలిపినాడు.

తన యాజకత్వం ముగించుకొని అవ్ అను ఐదవ మాసము 1వ తేదీకి ఇల్లు చేరినాడు. లూకా 1:23 అదే రోజు తన భార్యయైన ఎలీసబెత్ గర్భము ధరించి అయిదు నెలలు ఇతరులకు కంటపడకుండెను. లూకా 1:24,25

ఎలీసబెత్‌నకు ఆరవనెల సమయంలో కన్యమరియకు మెస్సీయ జననవార్త గబ్రియేలను యావెదూత ద్వారా తెలుపబడెను. లూకా 1:26-38 వీరి నెలల తారతమ్యమును సమయమును గమనించండి.

## ఎలీసబెత్

| | | | |
|---|---|---|---|
| 1. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 2. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 3. | 7వ నెల | ఏతనీమ్ | 30 దినములు |
| 4. | 8వ నెల | బూల్ | 29 దినములు |
| 5. | 9వ నెల | కిస్లేవ్ | 30 దినములు |
| 6. | 10వ నెల | టెబేత్ | 29 దినములు |
| 7. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 8. | 12వ నెల | ఆదార్ | 29 దినములు |
| 9. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 10. | 2వ నెల | జీవ్ | 14 దినములు |
| | | | 280 దినములు |

**బాప్తీస్మమిచ్చే యోహాను బైబిలు క్యాలెండరు ప్రకారం 2వ నెలయైన జీవ్ 14వ తేదీన జన్మించినాడు.**

## కన్య మరియ

| | | | |
|---|---|---|---|
| 1. | 10వ నెల | టెబేత్ | 29 దినములు |
| 2. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 3. | 12వ నెల | ఆదార్ | 29 దినములు |
| 4. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 5. | 2వ నెల | జీవ్ | 29 దినములు |
| 6. | 3వ నెల | సీవాన్ | 30 దినములు |
| 7. | 4వ నెల | తమ్మూజ్ | 29 దినములు |
| 8. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 9. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 10. | 7వ నెల | ఏతనీమ్ | 15 దినములు |
| | | | 280 దినములు |

**మెస్సీయ బైబిలు క్యాలెండరు ప్రకారం 7వ నెలయైన ఏతనీమ్ 15వ తేదీన జన్మించాడు**

**ఏతనీమ్ అనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వస్తుంది. ఎన్నడూ డిశెంబర్‌లో రాదు. గనుక డిశెంబర్ 25న మెస్సీయ పుట్టలేదని వాక్యము చెప్పుచున్న నగ్నసత్యము మీకు వాక్యం కావాలా? సాతాను ఆచారం కావాలా? మీరే కోరుకొనుడి.**

## యషువ మెస్సీయ జననమును తెలుపు పట్టీ, ఇంగ్లీషు నెలలు, తెలుగు నెలలకు సరిపోవు హెబ్రీ నెలలు (బైబిల్ నెలలు)

| మార్చి-ఏప్రిల్ | ఏప్రిల్-మే | మే-జూన్ | జూన్-జూలై | జూలై-ఆగష్టు | ఆగష్టు-సెప్టెంబర్ | సెప్టెంబర్-అక్టోబర్ | అక్టోబర్-నవంబర్ | నవంబర్-డిశెంబర్ | డిశెంబర్-జనవరి | జనవరి-ఫిబ్రవరి | ఫిబ్రవరి-మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చైత్రము | వైశాఖము | జ్యేష్ఠము | ఆషాడము | శ్రావణము | భాద్రపదము | ఆశ్వయజము | కార్తీకము | మార్గశిరము | పుష్యము | మాఘము | ఫాల్గుణము |
| 1వ నెల 30 | 2వ నెల 29 | 3వ నెల 30 | 4వ నెల 29 | 5వ నెల 30 | 6వ నెల 29 | 7వ నెల 30 | 8వ నెల 29 | 9వ నెల 30 | 10వ నెల 29 | 11వ నెల 30 | 12వ నెల 29 |
| 1దిన 27:2 | 1దిన 27:4 | 1దిన 27:5 | 1దిన 27:7 | 1దిన 27:8 | 1దిన 27:9 | 1దిన 27:10 | 1దిన 27:11 | 1దిన 27:12 | 1దిన 27:13 | 1దిన 27:14 | 1దిన 27:15 |
| నీసాన్ | జీవ్ | సీవాన్ | తమ్మూజ్ | అవ్ | ఏలూల్ | ఏతనీమ్ | బూల్ | కిస్లేవ్ | టెబేత్ | శెబాట్ | ఆదార్ |
| ఎస్తేరు 3:7 | 1రాజులు 6:1 | ఎస్తేరు 8:9 | జెకర్యా 8:19 | ఎజ్రా 7:9 | నెహెమ్యా 6:15 | 1రాజులు 8:2 | 1రాజులు 6:38 | నెహెమ్యా 1:1 | ఎస్తేరు 1:6 | జెకర్యా 1:7 | ఎస్తేరు 3:7 |
| పస్కా,పులియని రొట్టెల పండుగలు | | పెంతెకొస్తు పండుగ | | | | జ్ఞాపకార్థ శృంగధ్వని, పాపప్రాయశ్చిత్తార్థ, పర్ణశాలల పండుగలు | | | | | |

## రాజైన దావీదు ద్వారా సంవత్సరమునకు 24 తరగతులుగా విభజించబడిన యాజకులు వారి పక్షకాలములు 1దినవృత్తాంతములు 24:7-18

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యెహోయారీబు | యెదాయా | హారీము | శెయొరీము | మల్కీయా | మీయామిను | హక్కోజు | **అబీయా** | యేషూవ | షెకన్యా | ఎల్యాషీబు | యాకీము | హుప్పా | యెషెబాబు | బిల్గా | ఇమ్మేరు | హెజీరు | హప్పిస్సేసు | పెతహయా | యెహెజ్కేలు | యాకీను | గామూలు | దెలాయ్యా | మయజ్యా |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |
| | | | | | | | లూకా 1:5 లూకా 1:8 | ఎలీసబెత్‌కు మొదటి నెల | | ఎలీసబెత్‌కు రెండవ నెల | | ఎలీసబెత్‌కు మూడవ నెల | | ఎలీసబెత్‌కు నాల్గవ నెల | | ఎలీసబెత్‌కు ఐదవ నెల | | ఎలీసబెత్‌కు ఆరవ నెల | | ఎలీసబెత్‌కు ఏడవ నెల | | ఎలీసబెత్‌కు ఎనిమిదవనెల | |
| | | | | | | | | | | | | | | | | | | కన్యమరియకు మొదటి నెల | | కన్యమరియకు రెండవ నెల | | కన్యమరియకు మూడవ నెల | |
| ఎలీసబెత్‌కు తొమ్మిదవనెల | | ఎలీసబెత్‌కు పదియవ నెల | | | | | | | | | | | | | | | | | | | | | |
| కన్యమరియకు నాల్గవ నెల | | కన్యమరియకు ఐదవ నెల | | కన్యమరియకు ఆరవ నెల | | కన్యమరియకు ఏడవ నెల | | కన్యమరియకు ఎనిమిదవనెల | | కన్యమరియకు తొమ్మిదవనెల | | కన్యమరియకు పదియవనెల | | | | | | | | | | | |

Designed by **Bro. Isaac E. Kusuma**
Malikipuram-533 253

**ఎలీసబెత్ అవ్ అనే ఐదవ నెలలో గర్భం ధరించి జీవ్ అనే రెండవ నెల 14వ తేదీకి 280 రోజులు పూర్తి చేసుకుని బాప్తీస్మమిచ్చే యోహానుకు జన్మనిచ్చినది**
**కన్యమరియ టెబేత్ అనే పదవ నెలలో గర్భం ధరించి ఏతనీమ్/టిష్రీ అనే 15వ తేదీకి 280 రోజులు పూర్తి చేసుకుని లోక రక్షకుడైన యషువ మెస్సీయకు జన్మనిచ్చినది**
**మిషలేని పాపములో (యోహాను 15:22) జీవించక, బుద్ధిపూర్వకముగా పాపము చేయక (హెబ్రీ 10:26) సత్యాన్వేషులై సత్యమును వెంబడించండి.**

# ఈ క్రొత్త సంవత్సరము ఎవరిది? ఎవరు ప్రవేశపెట్టారు?

ఈ లోకాధికారి సాతాను వాడు సర్వలోకమును మోసపుచ్చుచున్న మోసగాడు ప్రకటన 12:9. ఏర్పాటు చేయబడిన విశ్వాసులను సహితం మోసం చేయగలుగుతున్నాడంటే ఆశ్చర్యపడనవసరంలేదు. వాడు వేషం ధరించి బిషప్‌గా, పాస్టర్‌గా, రెవరెండ్‌గా, అపోస్తలునిగా, ప్రవక్తగా, అబ్బో బైబిలు బోధకునిలా బైబిల్ చేతపట్టి ప్రజల్ని మోసం చేసేస్తున్నాడు. వాడొక పెద్ద డూప్లికేట్ బోధకుడు. సంస్థలను నడిపిస్తున్న అధిపతి. కూలిబోధకులకు జీతాలిచ్చి సంస్థల్లో పోషిస్తున్న సంస్థానాధిపతి. ఈ డినామినేషన్లు అన్నింటికీ వాడే శిరస్సు. వీడు బిషప్‌గా, రెవరెండ్‌గా, సూపర్‌వైజర్‌గా అనేక సంఘాలను నాశనానికి నడిపిస్తున్న బైబిల్ బోధకుడు. వీడి బోధ అంతా బైబిల్‌కి వ్యతిరేకమే. బైబిల్ పట్టుకున్న తండోపతండ జనసమూహములను వాడి కుయుక్తి, కుట్ర ఆలోచనలతో దారి తప్పించివేస్తున్నాడు. **బైబిల్లో పరమతండ్రి యిచ్చిన క్యాలెండరు ఉంది. దానికి డూప్లికేట్ క్యాలెండరు : జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిశెంబర్.** ఈ సాతాను డూప్లికేట్ క్యాలెండర్ ద్వారా అసలు క్యాలెండర్‌ని ప్రజలకు అందనివ్వకుండా చేసేస్తున్నాడు. దానికి బైబిల్ పట్టుకొని బోధలు చేస్తున్న ఈ దొంగబోధకులంతా దాసోహం చేస్తున్నారు. జనవరి క్రొత్త సంవత్సరము అనిగాని, సంవత్సరానికి మొదటి నెల జనవరి అని గాని బోధించే బోధకులందరూ సాతాను ఉచ్చులో ఉన్నవారే. చూడండి బైబిల్లో ఉన్న క్యాలెండర్.

| బైబిల్ నెలలు | దినములు | రిఫరెన్స్ | సాతాను-క్యాలెండర్ |
|---|---|---|---|
| 1వనెల నీసాన్/అబీబ్ | 30 దినములు | ఎస్తేరు 3:7 | మార్చి-ఏప్రిల్ |
| 2వనెల జీఫ్/ఇయ్యార్ | 29 దినములు | 1రాజులు 6:1 | ఏప్రిల్-మే |
| 3వనెల సీవాన్ | 30 దినములు | ఎస్తేరు 8:9 | మే-జూన్ |
| 4వనెల తమ్మూజ్ | 29 దినములు | జెకర్యా 8:19 | జూన్-జూలై |
| 5వనెల అవ్ | 30 దినములు | యిర్మీయా 52:12 | జూలై-ఆగష్టు |
| 6వనెల ఏలూల్ | 29 దినములు | నెహెమ్యా 6:15 | ఆగష్టు-సెప్టెంబర్ |
| 7వనెల ఏతనీమ్/టిష్రీ | 30 దినములు | 1రాజులు 8:2 | సెప్టెంబర్-అక్టోబర్ |
| 8వనెల బూల్/మార్హెసెవాన్ | 29 దినములు | 1రాజులు 6:38 | అక్టోబర్-నవంబర్ |
| 9వనెల కిస్లేవు | 30 దినములు | జెకర్యా 7:1 | నవంబర్-డిశెంబర్ |
| 10వనెల టెబెత్ | 29 దినములు | ఎస్తేరు 2:16 | డిశెంబర్-జనవరి |
| 11వనెల శెబాట్ | 30 దినములు | జెకర్యా 1:7 | జనవరి-ఫిబ్రవరి |
| 12వనెల ఆదార్ | 29 దినములు | ఎస్తేరు 3:13 | ఫిబ్రవరి-మార్చి |

బైబిల్లో చెప్పబడిన మొదటినెల రిఫరెన్సులు:

1. నీ ఎలోహీం అయిన యావె యొక్క కన్నులు సంవత్సరాది (నీసాను/అబీబ్ 1నుండి) మొదలుకొని సంవత్సరాంతము (ఆదారు 29వరకు)ఎల్లప్పుడు దాని మీద ఉండును....................ద్వితీ 11:12
2. సంవత్సరమును దయాకిరీటము ధరింపజేసియున్నావు..................................కీర్తనలు 65:11
3. నెలలో ఈ నెల మీకు మొదటిది ఇది మీ సంవత్సరమునకు మొదటినెల...................నిర్గమ 12:2
4. నీసాను మాసమున (జనవరి కాదు) అనగా ప్రథమ మాసమున................................ఎస్తేరు 3:7
5. అబీబను నెలను ఆచరించి నీ ఎలోహీం అయిన యావెకు పస్కా పండుగ జరిగింపవలెను...ద్వితీ 16:1

ప్రియ సహోదరుడా, సహోదరీ!

లేఖనముల పరమంగా ప్రపంచానికి సూర్యుడు ఒక్కడే, చంద్రుడు ఒక్కడే, వాటివలననే సూచనలు, కాలములు, దినములు, వారములు, నెలలు, సంవత్సరములు లెక్కించబడుచున్నవి. ఆదికాండము 1:14-18

నెలపొడుపు (Newmoon) ద్వారా నెల ఆరంభమగుచున్నది. (సంఖ్యా 10:10 +28:11) సూర్యాస్తమయమునుండి సూర్యాస్తమయమువరకు ఒక దినము అంటే 24 గంటలు. (ఆది 1:5+లేవీ 23:32+నెహెమ్యా 13:19) వారమునకు ఏడు దినములు (ఆది 1:5, 8,13,19,23,31 +2:2)నెలకు 30,29 దినములు, సంవత్సరమునకు 12 నెలలు, (1దిన 27:2,4,5,7,8,9,10,11,12,13,14,15) దినమునకు 24గంటలు, (యోహాను 11:9) ఇది బైబిలు చెప్తున్న నగ్నసత్యము. పాపం ఈ దొంగబోధకులు చాలా తేలికగా చెప్పేస్తున్నట్లు "జనవరి" అంటే సంవత్సరాది కాదు. సంవత్సరాది అంటే నీసాన్/అబీబ్. సంవత్సరాంతము అంటే ఆదారును సూచిస్తుంది. సాతానుగాడు సూపర్ డూప్లికేట్. గనుక వాడి బోధకులు చేసేది అంతా అదేపని. (2కొరింథీ 11:14)

ఉదాహరణకి ఒక్క విషయం : 1రాజులు 12:32 ఇక్కడ సాతానుగాడి మిషనరీ/సంస్థానాధిపతి రెండు ఆలయాలు కట్టించి కూలిబోధకులను ఏర్పరచి లేవీయులైన అసలు బోధకులు 7వనెల 15వ దినమును పర్ణశాలల పండుగ బైబిలు ప్రకారముగా ఆచరించుచున్నట్లుగా ఈ దొంగ మిషనరీ 8వనెల 15వ దినమును ఆచరించుచున్నాడు. చూసారా! వీడి డూప్లికేట్ పండుగ తేదీ? అసలు పండుగ 7వ నెల 15వ దినమయితే, వీడిది 8వ నెల 15వ తేదీ. అలా దారి తప్పించాడు ఆనాటి ఇశ్రాయేలీయులను. ఈనాడు ఈ క్రైస్తవ బోధకులందరూ ఇదే పని చేస్తున్నారు. సంస్థలన్నీ ఇంతే. వీళ్ళ పండుగదినాలకు బైబిలు ఆధారాలు లేవు. ఉంటే చూపించమనండి. డిశెంబర్ 25న మెస్సీయ జన్మించలేదు. అది వీళ్ళ దొంగబోధ.

**పాఠకులైన మిమ్ములను ఒక ప్రశ్న అడగనివ్వండి :** నేను మార్చి 17 శనివారం పుట్టాను. నా పుట్టినరోజు ప్రతీ సం॥ శనివారమే వస్తుందా? మరి మెస్సీయ శుక్రవారం చనిపోయాడని అబద్ధాలు బోధిస్తున్న ఈ అబద్ధబోధకుల అందరికీ ఆయన మరణదినం ప్రతీ సం॥ము శుక్రవారమే ఎలా వస్తుందో కొంచెం వివరించి చెప్పమనండి. చదువుకున్నవారికి జ్ఞానం లేదా? చదువులేనివాడికి దీనిని వివరించి చెప్పలేడా? **M.D., D.D., B.D.లు చదివిన బుద్ధిలేని రెవరెండ్లకు బుర్ర ఎక్కడుంది?** మెస్సీయ పస్కా పశువుగా మొదటినెల అంటే నీసాన్ లేక అబీబ్ 14వ తేదీన చనిపోయాడు. అబీబ్ 14 ప్రతీ సం॥ము శుక్రవారమే ఎలా వస్తుంది? తేదీ బైబిల్ చెప్తుండగా, సాతానుగాడి దొంగబోధయైన వారమునకు ప్రాముఖ్యత ఏమిటి? **లోకమంతా మోసపోలేదా? గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే మోసం కాదా? ఆలోచించండి.**

బైబిలు పండుగలు తెలియవుగాని బైబిల్ బోధకుడు, క్రొత్తనిబంధనకీ-పాతనిబంధనకీ తేడా తెలియనివాడు పాస్టర్, సోది చెప్పే సోదెగాళ్ళు సూపర్‌వైజర్లు, అబద్ధాలు, మాయ, మోసం చేసేవాళ్ళు సంస్థానాధిపతులు, వీరంతా అయ్యగార్లు, అమ్మగార్లు. **నేను 20సం॥రాల నుండి వెతుకుతున్నాను ఎవడైనా సత్యం చెప్పే బోధకుడు ఉన్నాడా అని? నాకు ఇంతవరకు ఎవడూ కనిపించలేదు.** అడిగితే చెప్పరు నిజం చెప్పితే నమ్మరు. సాయంత్రం 6గం॥ల నుండి మరుసటి సాయంత్రం 6గం॥లకు ఒక రోజని బైబిలు చెప్తుంటే, రాత్రి 12గం॥ల నుండి రోజు ప్రారంభమట. ఈ అబద్ధాలు బైబిలు తెలిసిన మేమెలా నమ్మాలి? ఎలా నమ్మగలం? వాక్యానికి ఏదీ కలుపకూడదు, తీయకూడదు అని చెప్తున్నారే ఆ పని చేసేది వీరే గదా! పాతకాలంలో కొంతమంది తిండిబోతు బోధకులు ప్రజల్ని పాపాలకు పురికొల్పేవారట. వాళ్ళు పాపం చేయడంవలన వీళ్ళకి మాంసం దొరికేదట. ఈనాడు పాస్టర్లు కూడా ఇలాగే ఉన్నారు. **"నా జనులు పాప పరిహార బలి మాంసమును (యాజకులు) తిందురు గనుక జనులు మరి అధికముగా పాపము చేయవలెనని వారు కోరుదురు" హోషేయ 4:8. తెలుగు రిఫరెన్సు బైబిల్లో చదవండి. ఈ వాక్యం మీ బైబిల్లో అలా లేదులెండి. అయినా ఫుట్‌నోట్‌లో కూడా చూడండి. బైబిలు సొసైటీ వారిలో కూడా సాతాను పనిచేస్తూ ట్రాన్స్‌లేషన్ రూపంలో అర్థాలు మార్చేస్తున్నారు.** అదే విధంగా నేడు పాస్టర్లు ప్రజలను తప్పుదారికి మళ్ళించి దండుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇలా ప్రజలు తప్పుదారిలో ఉంటే వాళ్ళకి ఎన్నో కానుకలు, ఎంతో డబ్బు వస్తాయి కదా! క్రిస్మస్ పండుగ పేరున ఎంత దోచుకోవచ్చు? యిలా అర్థంకాని రీతిలో బోధకులు ప్రజలను తప్పుడు సిద్ధాంతాల దారిలో ఉంచి వీళ్ళు భ్రష్టబోధలు చేయడమే గాక విశ్వాసులను భ్రష్టులుగా చేస్తున్నారు. నిజం చెప్పవలసిన బోధకుడే అబద్ధాలను బోధిస్తుంటే **(కంచె చేను మేసేస్తుంటే)** ఈ వ్యవస్థ ఎలా మారగలదు?? పొట్టకూటికోసం అన్యాచారాలకు బానిసలై వాటిని ఆచరించడం వలన వాక్యమునకు ఏ విధమైన ప్రాముఖ్యత ఉండదు. వాక్యం నిరర్థకమైపోతుంది మత్తయి 15:9. వ్యర్థారాధన చేస్తూ అబద్ధాలతో జీవిస్తూ పరలోకం ఎలా వెళ్ళగలరు? గనుక క్రొత్త సం॥ము జనవరి 1 మనది కాదు. సాతానుగాడి డూప్లికేట్ సంవత్సరం. వాడి డూప్లికేట్ పండుగలకు బైబిల్ రిఫరెన్సులు వాడుకోకండి. అది కలిపి చెరపడం అవుతుంది.

వాక్యానికి వ్యతిరేకంగా పండుగలు జరిపించునవి ఆయన సంఘాలు కావు. ఆయన నామంలో సాతానుగాడి సంఘాలు మాత్రమే. యెషయా 4:1లోని స్త్రీలవంటి సంఘాలు. ఈ ఏడుగురు స్త్రీలు **(వీళ్ళు కన్యకలు కారు, ఆఖరికి బుద్ధిలేని కన్యకలు కూడా కారు)** ఒక్క పురుషుడైన మెస్సీయను పట్టుకొని, ఆయన పేరు చెప్పుకుంటూ వాళ్ళ అన్నము, వాళ్ళ వస్త్రాలు వాళ్ళే సంపాదించుకుంటూ బ్రతికేస్తున్నారు. ఈ స్త్రీలు సంఘాలకు సాదృశ్యంగా ఉన్నారు. పేరుకి క్రైస్తవ సంఘాలే గాని అందులో ఆయన లేడు, ఆయన బోధ లేదు, ఆయన అధికారం లేదు, ఆయన యాజకులు లేరు, ఆయన వాక్యం అంతకన్నా లేదు అంతా డూప్లికేట్. యరోబాము దేవాలయమువలె (1రాజులు 12:25-33) ఈ మిషను సంఘాలు ఉన్నాయి. అన్నీ మిషనులోనే దొరికేస్తున్నాయి. అటాచ్డ్ బాత్‌రూమ్ వలె అటాచ్డ్ నరకం కూడ ఈ మిషనులన్నింటికీ అమర్చబడి ఉంది. ఇది ఎవరికి కనిపిస్తుంది? ఆయన ఉగ్రత దినమందు సంస్థానాధిపతులను, సంస్థలో పనిచేస్తున్న కూలిబోధకులను, సంస్థ బోధల ద్వారా మోసపోయిన విశ్వాసులను అగ్నిగుండంలోకి త్రోసేస్తాడు. అందుకే అబద్ధాలనుండి బయటకు రండి. ఆరని అగ్నికి ఆహుతైపోకముందే సత్యాన్ని వెంబడించండి. బైబిల్లోని పండుగలను వెదికి వెంటాడండి. అబద్ధబోధకుల బారినుండి వెడలిరండి.

**డిశెంబర్ 31 వాచ్‌నైట్ సర్వీస్‌కు మరియు జనవరి 1 క్రొత్తసంవత్సర ఆరాధనకు మిమ్ములను పిలుచు బోధకులను ముందుగా అది ఎలా వాక్య సమ్మతమో ఋజువు పర్చమని నిలదీసి అడగండి. బెరయ సమాజము (అ॥కార్య 17:11) వారి వలె లేఖనములను పరిశోధించుచూ మిమ్మును ఏ బోధకులూ మోసపర్చకుండా చూచుకొనుడి.**

**జూలియన్ సీజర్ ద్వారా B.C 45లో జూలియన్ క్యాలెండర్, A.D 582లో పోప్ గ్రిగరీ VIII ద్వారా గ్రిగోరియన్ క్యాలెండర్ తయారుచేయబడినది.**



Julius Caesar Gregory XIII

| 1582 | OCTOBER | | | | | 1582 |
|---|---|---|---|---|---|---|
| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
| | 1 | 2 | 3 | 4 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |
| 31 | | | | | | |

The Seventh Day is still the Sabbath

**నల్లజర్ల ఓపెన్ ఎయిర్ మీటింగ్‌లో సువార్తికులతో బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ**







# క్రైస్తవులైన మీరు పాతనిబంధన పాటించుటలేదా?-1

విశ్రాంతిదినము (షబ్బాత్) అనేసరికి వెంటనే అది పాతనిబంధన అనడం క్రైస్తవులకు పరిపాటి అయ్యిపోయింది. కాని వాస్తవానికి క్రైస్తవబోధకులు అందరూ పాతనిబంధననే అనుసరిస్తున్నారు. పాతనిబంధనలోని విషయాలే చాలావరకూ పాటిస్తున్నారు. పాతనిబంధనలో చెప్పినవే కాపీ చేసి బ్రతుకుతున్నారు. కాదనడానికి వీలుకాని ఆధారములు నేను చూపిస్తున్నాను చూడండి.

1. పాతనిబంధన ప్రకారం పాపం పోవాలంటే రక్తమే దానికి పరిహారం. పాపములన్నీ కూడా రక్త ప్రోక్షణవలనే పోయినవి. అదే నమూనాను అనుసరించి మెస్సీయ రక్తము ద్వారా పాపములను పోగొట్టుకొనుచున్నారు. అది పాతనిబంధనలోని నియమమే గదా! నిర్గమ 24:5-9, హెబ్రీ 9:22, 1యోహాను 1:7
2. క్రైస్తవ బోధకులందరూ మారుమనస్సు పొందమని బోధలు చేస్తున్నారు. ఇదీ పాతనిబంధనలోని నియమమే కదా! ఆదికాండం నుండి మలాకీ గ్రంథం వరకూ చూస్తే మనుష్యులను మారుమనస్సు పొందమని పరమతండ్రి ఆజ్ఞాపించలేదా? అదీ పాతనిబంధన బోధయే గదా! యోనా నీనెవె పట్టణమునకు మారుమనస్సునుగూర్చి బోధించలేదా?
3. క్రైస్తవ బోధకులందరూ బాప్తిస్మం పొందమని బోధిస్తున్నారు. అసలు బాప్తీస్మానికి మూలము ఎక్కడ? 1కొరింథీ 10:2 చదవండి. బాప్తీస్మము కూడా పాతనిబంధన నియమమే కాదా! విశ్రాంతిదినము పాటించడమే పాతనిబంధన నియమమా? మరి బాప్తీస్మం పొందడం పాతనిబంధన నియమము కాదా? ఏమి పిచ్చి క్రైస్తవబోధకులు వీరంతా!
4. ఆరు దినములు పనిచేసి ఏడవదినము విశ్రమించుట పాతనిబంధన నియమము (నిర్గమ 20:9, లూకా 13:14)అయితే మరి మీరు చేస్తున్న పని ఏమిటి? సోమవారం నుండి శనివారం వరకూ ఆరు దినములు పనులు చేసుకుంటూ, ఉద్యోగములు చేసుకుంటూ వారమునకు ఒక్క దినమున ఆరాధనకు కూడుట పాతనిబంధన నియమము కాదా? ఇది అడిగితే ఆదివారం పాస్టరుగారు ఒకాయన ప్రతీదినము దేవాలయములో కూడుకున్నారని (అ॥కార్య 2:46) చూపించారు. సరే దానిని మీరు నమ్ముతారా? అని అడిగితే నమ్ముతాము అన్నారు. అలాగైతే మీరు ఆదివారం చర్చి తలుపులు ఎలా తెరుస్తు ఆరాధన చేస్తున్నారో అదే విధంగా సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారములు కూడా తెరిచి ఆరాధించండి అన్నాను. ఇక మీ విశ్వాసులు ఎవరూ పనులకు గాని ఉద్యోగాలకు గాని వెళ్లకూడదు, వెళ్లవలసిన అవసరత కూడా ఉండదు అన్నాను. దెబ్బతో నోరుమూసుకున్నాడు. ఇలాంటి కొన్ని కొన్ని వాక్యములు చూపించడానికేగాని ఆచరించడానికి పనికిరావు. గనుక మోసపోకండి.
5. పాతనిబంధన నియమము ప్రకారము ఇంటిపై పిట్టగోడ కట్టమన్నారు (ద్వితీ 22:8). మరి ఈనాడు క్రైస్తవులమని చెప్పుకునే వీరు, క్రొత్తనిబంధన భక్తులం అని చెప్పుకునే వీరు వీరి డాబాలకు పిట్టగోడలు ఎందుకు కడుతున్నారు? ఇది పాతనిబంధన నియమము కదా!
6. పాతనిబంధన నియమము ప్రకారము ఒక వ్యక్తి బహిర్భూమికి వెళ్లేటప్పుడు త్రొల్లిక తీసుకొని గొయ్యి త్రవ్వి అందులో కూర్చుని మలమును మట్టితో కప్పిపెట్టుమని చెప్పబడినది (ద్వితీ 23:12-14). మరి ఇప్పుడు అదే గొయ్యిని 10-15సం॥రాల వరకూ సరిపడేదానిలా సెప్టిక్ లావెట్రీ కడుతున్నారు. ఇది పాతనిబంధన నియమమే కాదా?
7. పాతనిబంధన నియమము ప్రకారము యూదులు లేక ఇశ్రాయేలీయులు అన్యులను వివాహమాడరాదు, వివాహమాడరు. మరి క్రొత్తనిబంధన భక్తులం అని చెప్పుకునే ఈ క్రైస్తవులు అన్యులను పెండ్లి చేసుకోవద్దని బోధించుటలేదా? విశ్వాసులు అవిశ్వాసులను పెండ్లి చేసుకోకూడదని చెప్పుటలేదా? బాప్తీస్మం తీసుకోకపోతే పెండ్లిండ్లు చేస్తున్నారా? ఇది పాతనిబంధన నియమము కాదా?
8. పాతనిబంధన నియమము ప్రకారం బహిష్ఠయైన స్త్రీని కూడరాదని వాక్యం వివరిస్తున్నది. అయితే క్రొత్తనిబంధన ప్రకారం బహిష్ఠయైన స్త్రీని కూడవచ్చునా? క్రైస్తవులందరూ అలాగే కూడుతున్నారా (లేదే?) మరి ఈ నియమము పాతనిబంధనలో కాక క్రొత్తనిబంధనలో ఉన్నదా?
9. వావివరుసలు పాతనిబంధనలోనే ఉన్నాయి (లేవీ 18:6-23). అమ్మ, అక్క, చెల్లి, పెద్దమ్మ, పిన్నమ్మ, మొ॥గు వావివరుసలు అన్నీ పాతనిబంధన నియమములోనే చెప్పబడినవి. మరి అవి ఈనాడు మనం పాటించుటలేదా? అంటే మనం పాతనిబంధన నియమములు అనుసరించుట లేదా?
10. ఆరాధన చేయడం అనునది పాతనిబంధన నియమములోనే చెప్పబడినది (యెహె 46:3,9) మరి క్రొత్తనిబంధన అని చెప్పుకునే క్రైస్తవులు ఆరాధన చేయుట పాతనిబంధన నియమమును బట్టేకదా! కాదా? అదే విధంగా పాస్టర్లు దశమభాగం తీసుకోవడం లేక వర్థిల్లిన కొలదీ విశ్వాసుల దగ్గర తీసుకోవడం పాతనిబంధన నియమము కాదా?
11. పురిటాలుకు సంబంధించిన విధులు పాతనిబంధన నియమములోనే ఉన్నవి (లేవీ 12వ అధ్యాయం) భార్య ప్రసవవేదన సమయం వచ్చేసరికి అమ్మగారింటికి పంపించేసి 3నెలలు తర్వాత లేక 6నెలల తర్వాత తీసుకు తెచ్చుకోవడం పాతనిబంధన నియమము కాక క్రొత్తనిబంధన నియమమా? వెనుకటికి ఎవడో అన్నాడట "నేను మాంసం ముక్కలు తినను గాని దానిలో పులుసు మాత్రం తింటానని" అలాగుంది ఈ నామకార్థ క్రైస్తవుల, క్రైస్తవబోధకుల తంతు. అనుభవించేవి, కాపీ కొట్టేవి అన్నీ పాతనిబంధన నియమములు పైకి చెప్పేవి మాత్రం క్రొత్తనిబంధన మాటలు అంటూ వాళ్ళని వాళ్ళు మోసగించుకుంటున్నారు.
12. లా అండ్ ఆర్డర్ అంతా ధర్మశాస్త్రము మీదే ఆధారపడి ఉంది. ఇది తప్పు, ఇది ఒప్పు అని చెప్పగలుగుతున్నారంటే దానికి గల ఆధారం ధర్మశాస్త్రము మాత్రమే:ధర్మశాస్త్రము లేకపోతే:
    పాపమంటే తెలియదు.......................................................రోమా 4:15
    పాపము నిరూపించబడదు.................................................రోమా 7:7,8
13. పాతనిబంధన నియమం ప్రకారం విగ్రహారాధన చేయరాదు అందుకే గదా క్రైస్తవ బోధకులు సిలువలు, ఫొటోలు తప్పుఅని బోధిస్తున్నారు
14. పాతనిబంధన నియమము ప్రకారం యౌవ్వన కాలమందే సేవకు రావాలి. (సంఖ్యా 4:3,23) అందుకే గదా క్రైస్తవ బోధకులు రిటైర్డ్ ఉద్యోగస్థులు తదితరులను దేవునిచే పిలువబడిన బోధకులు కారు అని అంటున్నారు, యౌవన కాలంలో దేవుని కాడిని-దేవుని సేవను చేయాలని ఇప్పటి పాస్టర్లు యౌవనస్థులను పురికొల్పుట పాతనిబంధన నియమమే గదా? వి॥వా 3:27
15. దీవెనలు శాపములు ద్వితీ 28అధ్యాయము పాతనిబంధన నియమములే గదా మరి ఈ క్రొత్తనిబంధన బోధకులు దీవించడం, శపించడము ఏమిటి? ఇది పాతనిబంధన నియమమే గదా?

యషువ మెస్సీయ ధర్మశాస్త్రమును కొట్టివేయుటకు రాలేదు (మత్తయి 5:17,18). నెరవేర్చి కొట్టివేసాడంటారు క్రైస్తవుల్లోని అబద్ధబోధకులు. ఒకతను అన్నాడు "విశ్రాంతిదినము మనుష్యులకొరకే గాని మనుష్యుడు విశ్రాంతిదినము కొరకు కాదు" అని (మార్కు 2:27,28) చూపించాడు. దీని అర్థమేమిటి అని అడిగితే విశ్రాంతిదినముతో మనుష్యులకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. సరే నీవు అన్న మాటకు కట్టుబడి ఉంటే ఈ వాక్యానికి అర్థం చెప్పమని 1కొరింథీ 11:9 చూపించాను. మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు. నీవు చూపించిన మార్కు 2:27 ప్రకారం 1కొరింథీ 11:9 వచనానికి నీవు అర్థం చెప్పగలిగితే విశ్రాంతిదినమునకు మనుష్యులకు ఎలాంటి సంబంధం ఉందో తేలిపోతాది అన్నాను. సమాధానం లేదు. కొంతమంది కొలస్సీ 2:16 చూపిస్తారు. దానికి మీరు 1తిమోతి 5:14 చూపంచి రెండు వాక్యములకు అర్థం చెప్పమని అడిగితే తేలిపోతాది. సాతాను వాక్యం చూపించి మోసగించగలడు. కాని పరమతండ్రి సంబంధులు జీవవాక్యం (ఫిలిప్పీ 2:16) కలిగివుంటారు. గనుక వారిని జయించగలరు.

యెహోవ సాక్షులు, క్రిస్టడెల్ఫియన్స్, దేవుని సంఘం, యావె సమాజం మొ॥గు వారు తండ్రి వేరు-కుమారుడు వేరు అని బోధిస్తు ఇద్దరికి సంబంధించిన వాక్యములు వ్రాసుకుని వాటితో వాదిస్తూ ఉంటారు. ఇది మరీ చండాలమైన వాదన. పూర్తి అక్షరానుసారమే గాని ఆత్మీయత కనిపించదు. వాళ్ళు చూపించిన రిఫరెన్సులనే నమ్మించాలని ప్రయత్నిస్తూ ఉంటారు. ఒకతను హెబ్రీ 1:1,2 చూపించి కుమారుని ద్వారా ప్రపంచాలను నిర్మించాడు అన్నాడు. ఆ కుమారుడే నిత్యుడగు తండ్రి అని యెషయా 9:6 చూపించాను.ఇద్దరు కలిసి సృష్టిని తయారుచేసారు అని ఆదికాండంలోని మనము-మనపోలిక మొ॥గు మాటలు చూపించాడు. కాని ఒక్కడే అని యోబు 9:8 చూపించాను. తండ్రి కుడిపార్శ్వమున కూర్చున్నాడని వాక్యం చూపించాడు, స్తెఫను ఆయనను కుడి పార్శ్వమున చూసాడని చెప్పాడు. కుడిపార్శ్వమున ఎడమపార్శ్వమున దూతలున్నారని (1రాజులు 22:19) ఆయన ఆరోహణుడై తేజోమయుడయ్యాడని (1తిమోతి 3:16) నేను చూపించాను. అంతే: నేను నమ్మను అన్నాడు. నీ నమ్మకముతో నాకు సంబంధం లేదు అన్నాను. నేను ఒక్కడనే నమ్ముతాను, నీవు ఇద్దరు కాకపోతే ముగ్గురని నమ్ము లేదా మూడువందల లేక మూడు వేల మంది అని నమ్ము నాకు అనవసరం అన్నాను. వాదములు ఇలాగే ఉంటాయి. కాని మర్మములు పరమతండ్రి ఆయన బిడ్డలకే బయలుపరుస్తాడు గాని అందరికీ కాదు (ఆమోసు 3:7, మత్తయి 13:11) ఇలాగైతే కలిసి ఉండడం కష్టం అన్నాడు. గోధుమలు-గురుగులు కలిసే ఉంటున్నాయి అన్నాను. ఎన్నో డినామినేషన్లు, మిషన్లు, గ్రూపులుగా ఉన్న క్రైస్తవులే కలిసి ఉంటున్నారు. ఇంట్లో ఎన్ని గొడవలు కలిగిన భార్య-భర్తలు కలిసే ఉంటున్నారు. నీ రక్తసంబంధులు, నీ బంధువులు, నీ అన్నదమ్ములు, నీ తండ్రి తల్లి తప్పుడు వాళ్ళయినా వాళ్లతో నీవు కలిసి ఉండడంలేదా? అని అడిగితే అది వేరు అన్నాడు. ఇక్కడ ప్రతీవాడు వాడి స్వార్థమునకు, వాడి స్వంత ఇష్టాన్ని నెరవేర్చుకోవడానికే గాని తండ్రి చిత్తమును చేయడానికి గాని గ్రహించడానికి గాని లేరు. గనుక సత్యమెరిగిన మనము అట్టి వదరుబోతుల నోర్లు మూయించవలసి యున్నది.

విశ్రాంతిదినము ఆచరించేవాళ్ళు క్రైస్తవులకు సమాధానం చెప్పడానికి భయపడాల్సిన పనిలేదు. ఎందుకంటే వాళ్లు కూడా పాతనిబంధన నియమములే అనేకము ఆచరిస్తున్నారు. నేను కేవలం మచ్చుకు కొన్ని మాత్రమే వ్రాసాను. 613 ఆజ్ఞాలు చదవండి. అందులో ఎన్ని ప్రపంచంలోని ప్రజలు ఆచరిస్తున్నారో పరిశీలనగా చదవండి. మీకే తెలుస్తుంది. విడాకులు తీసుకోకుండా పెండ్లిచేసుకోకూడదనేది కూడా పాతనిబంధన నియమమే. అలాంటివి అనేకమైనవి క్రైస్తవులు చేస్తున్నారు గనుక విశ్రాంతిదినం పాటించేవారిని పాతనిబంధన పాటిస్తున్నారనుట అవివేకము. అది క్రైస్తవుల బుద్ధిహీనత. కనుక వాక్యమెరిగిన మీరు వారికి వాక్యం ద్వారా బుద్ధిచెప్పండి. బుద్ధిచెప్పడం కూడా బోధలో ఒక భాగం (మత్తయి 3:7, 1థెస్స 5:14, 1కొరింథీ 10:11) షలోం...!

# ఎందుకు వేరైపోతారు?

1. స్వేఛ్ఛానుసారులు గనుక........................................ సామెతలు 18:1
2. పిరికివారు గనుక................................................. ద్వితీ 20:4
3. ముందుకు సాగలేరు గనుక........................................ యిర్మీయా 7:24
4. కఠినమైనవి వినలేరు గనుక....................................... యోహాను 6:60
5. లెస్సైన జ్ఞానమునకు విరోధులు గనుక.............................. సామెతలు 18:1
6. పదవులు కావాలి గనుక............................................3యోహాను 9
7. డబ్బుకి ప్రలోభపడువారు గనుక................................... మత్తయి 26:15
8. వాక్యానుసారులతో కలిసి ఉండలేరు గనుక......................... హెబ్రీ 4:2
9. స్వంత పనులలో ఉండాలి గనుక.................................... లూకా 10:41
10. శోధనలు తట్టుకోలేరు గనుక..................................... నిర్గమ 16:2,3
11. దొంగలతో ఒప్పందం కుదుర్చుకున్నారు గనుక....................... మత్తయి 26:15,16
12. బోధకు తట్టుకోలేరు గనుక.......................................యోహాను 6:60
13. భయము, వణుకు గలవారు గనుక...................................న్యాయాధి 7:3
14. వాక్యమునకు సరిపోరు గనుక.....................................న్యాయాధి 7:5
15. తప్పులను సమర్థించుకొనువారు గనుక............................అ॥కార్య 15:38,39
16. మొదటి ప్రేమను, విశ్వాసమును చెరుపుకున్నారు గనుక.................. ప్రకటన 2:4
17. స్వార్థపరులై సాకులు చెప్పుకుంటారు గనుక........................ లూకా 14:18-20
18. వాక్య సంబంధులు కారు గనుక....................................1యోహాను 2:19
19. కంటికి యింపుగా ఉన్నవాటిని ఆశించువారు గనుక.....................ఆది 13:10,11
20. ఒక సంస్థలో/మిషన్‌లో సెటిల్ అయిపోయారు గనుక..................... న్యాయాధి 17:10, 18:18,19
21. విస్తారమైన ధనము కలిగినవారు గనుక.............................. ఆది 13:6
22. శరీర సంబంధులు గనుక........................................... గలతీ 4:29
23. ఇహలోక స్నేహితులు గనుక........................................ 2తిమోతి 4:10
24. శ్రమలు, హింసలు తట్టుకోలేరు గనుక.............................. మత్తయి 13:21
25. ఐహిక విచారము, ధనమోహం కలిగినవారు గనుక....................... మత్తయి 13:22
26. అసూయపరులు గనుక...............................................మత్తయి 27:18
27. తీవ్రమైన వివాదములు కలిగియున్నారు గనుక.........................అ॥కార్య 15:39

## ఎడిటర్ నోట్

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ.100/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. ఈ పత్రిక ప్రస్తుత కాలంలో కేవలం ఒక్క కుటుంబం ద్వారా మాత్రమే 2000 కాపీలు ప్రింట్ చేయబడుచున్నది. పుస్తకములు వ్రాయు సందర్భముగా మీ దశమభాగములను పంపించవలసి ఉన్నది. మన పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడుచుచూ దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. మన పరిచర్య కొరకై ప్రార్థించండి.

| | | |
|---|---|---|
| Isaac E. Kusuma | Isaac E. Kusuma | Isaac E. Kusuma |
| Online AcNo.30961655735 | OnlineAcNo.10025001028 | Online AcNo.62128006892 |
| Bank Code 12696 | Bank Code 0361 | Bank Code 21219 |
| State Bank of India | Andhra Bank | State Bank of Hyderabad |
| Malikipuram-533 253 | Malikipuram-533 253 | Malikipuram-533 253 |
| E.G.Dist | E.G.Dist | E.G.Dist |

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram-533253. E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved